# రుద్రహృదయోపనిషత్తు

– డా. కరి పురుషోత్తమాచార్యులు

**ఉపోద్ఘాతము :**

ఉపనిషత్తులు మొత్తం నూటఎనిమిది వాటిలో ఈశ–కేన–కఠ–ప్రశ్న–ముండ–మాండుక్య–తిత్తిరి ఐతరేయం చ ఛాందోగ్యం బృహదారణ్యకం దశ అని ఈ వాస్యము మొదలైన పది ఉపనిషత్తులు బహుళప్రచారంలో ఉన్నవి. మొత్తం నూట ఎనిమిది ఉపనిషత్తులు సామాన్యులకు తెలియడం కష్టతరం కనుక బ్రహ్మతత్వాన్ని తెలియడం అందరికీ లక్ష్యం, కనుక ఆ బ్రహ్మతత్వాలను విశదపరిచే, అలాగే మిగిలిన తొంభై ఎనిమిది ఉపనిషత్తుల సారాన్ని వీటిలో తెలుసుకోవచ్చు అన్న అభిప్రాయంతో ఈ పది ఉపనిషత్తులనూ పెద్దలు ప్రచారంలోకి తీసుకురావడం జరిగింది. అయితే మొత్తం నూట ఎనిమిది ఉపనిషత్తులు తెలియదగినవే. ఆ నూట ఎనిమిది ఉపనిషత్తుల వరుసలో ఈ రుద్రహృదయోపనిషత్తు కూడా ఒకటి. వరుస క్రమంలో చూసినట్లైతే ఈ రుద్ర హృదయోపనిషత్తు ఎనభైఐదవది. ఇది యజుర్వేదానికి సంబంధించినది.

**రుద్రహృదయోపనిషత్తు స్వరూపం విషయము**

నూట ఎనిమిది ఉపనిషత్తులలో ఎనభై ఐదవదైన ఈ రుద్రహృదయోపనిషత్తులో యాభైరెండు శ్లోకాలున్నాయి. ఈ ఉపనిషత్తు సహనావవతు అనే శాంతిమంత్రంతో మొదలౌతుంది. ఇందులోని విషయమంతా రుద్రాణి — రుద్రులమయమై ఉంటుంది. అంతా శైవంగా బాసిస్తుంది ఉపనిషత్తు. శ్రీ శుకమహర్షి తన తండ్రి వ్యాసభగవానుడిని నమస్కరించి తండ్రీ దేవతలలో సర్వదేవాత్మకుడు ఎవరు? ఎవరినిసేవిస్తే అందరు దేవతలూ తృప్తిని పొందుతారో సెలవియ్యవలసినది అని ప్రార్ధించగా వ్యాసులవారు ఉమా — మహేశ్వరులిరువురి యొక్క మహత్యాన్ని వర్ణిస్తారు ఈ రుద్ర హృదయోపనిషత్తులో

## సర్వం రుద్రమయం జగత్

సమస్తబ్రహ్మాండములయందునూ ఉన్నటువంటి దేవతలందరూ శివుడిలో ఉంటారు. కనుక వారంతా శివాత్మకులు. సమస్త దేవతలయందునూ రుద్రుడూ ఉంటాడు కాబట్టి రుద్రుడు సర్వదేవాత్మకుడు. రుద్రుడి యొక్క దక్షిణభాగమందు సూర్యుడు, బ్రహ్మ, మరియు దక్షిణాగ్ని, ఆహవనీయాగ్ని, గార్హపత్యాగ్ని అనబడే మూడు అగ్నులు నిత్యం ప్రకాశిస్తూ ఉంటారట. అలాగే రుద్రునికి ఎడమ భాగమున శివపత్నియైన ఉమాదేవి, విష్ణువు, మరియు చంద్రుడు వెలుగొందుతూ ఉంటారట. సర్వదేవాత్మకుడైన రుద్రుడి ఎవరు ద్వేషిస్తారో వారు విష్ణువును కూడా ద్వేషించినట్లే. అట్లే ఎవరు రుద్రుని గురించి తెలుసుకొనరో వారికి విష్ణువుకు సంబంధించిన జ్ఞానమూ కలుగదు. రుద్రుడు బ్రహ్మమయమైన వాడు, విష్ణుమయమైన వాడు కూడా. అగ్ని మరియు చంద్రుడు రుద్రుడిలో భాగం కాబట్టి బాహ్యంగా కనబడే అగ్నియొక్క తేజస్సు మరియు చంద్రుని యొక్క వెన్నెలా రుద్రదేవుని యొక్క ప్రకాశమే అని తెలుస్తున్నది.

## అంతరాత్మ– పరమాత్మ – సర్వాత్మ

సృష్టిలోని సర్వప్రకృతినీ స్త్రీలింగము గానూ, పుంలింగంగానూ విభజించి ఉభయ లింగాలలోనూ ఉన్న సమస్త ప్రకృతినీ రుద్రపార్వతులతో సమన్వయ పరుస్తున్నారు. పుంలింగంలో ఉన్న సృష్టిజాతమంతారుద్రస్వరూపంగానూ, స్త్రీలింగంలో ఉన్న ప్రకృతి అంతా భగవతి ఉమాదేవ స్వరూపంగానూ వర్ణించబడింది ఉపనిషత్తులో. సృష్టిలోని సమస్తప్రజలు స్థావరజంగమాలు, ఉమారుదాత్మకాలు వ్యక్తమయ్యేదంతా (బైటికి కనిపించేది) ఉమారూపం, అవ్యక్తమైనదంతా శివరూపమైనది. ఆత్మ – అంతరాత్మ–పరమాత్మ– ఈ మూడురకాల ఆత్మలను తెలుసని తరువాత పరమాత్మను ఆశ్రయించాలి. ఈ మూడు విధముల ఆత్మలలో బ్రహ్మ అంతరాత్మ అయితే, మహేశ్వరుడు పరమాత్మ సమస్తవస్తుకోటికీ సనాతనమైన ఆత్మ శ్రీమహావిష్ణువు. త్రైలోక్యవృక్షము–త్రిమూర్తులు –ఈ జగత్తునంతటినీ మూడులోకాలుగా విభజించి, ఆ

మూడు లోకాలనూ ఒకే మహావృక్షంగా వర్ణిస్తూ దానికి బ్రహ్మవిష్ణుమహేశ్వరులను ఆయువుపట్టుగా పేర్కొంటున్నారు. త్రైలోక్యవృక్షానికి అగ్రం వంటివాడు శ్రీమహావిష్ణువైతే, బ్రహ్మదేవుడు మధ్యభాగసదృశుడు అట్లే మహేశ్వరుడు మొదలువంటివాడు. అంతేకాదు, కార్యము-క్రియ-కారణములు మూడింటికి ఈ త్రిమూర్తులు ప్రతినిధులుగా కొనియాడబడుతున్నారు. కార్యం విష్ణువైతే, క్రియ బ్రహ్మదేవుడు, కారణం రుద్రుడట, జరుగుబాటు యొక్క సౌలభ్యం కోసమై రుద్రుడే ఒకే మూర్తిని మూడుగా చేసినాడు. మనుగడ కొరకై ప్రాణులకు ఒకలోకం కావాలి. జీవనం కోసం జ్ఞానం కావాలి. ఆజ్ఞానం ధర్మయుక్తం కావాలి. త్రిమూర్తులు ఈ మూడింటికీ సంకేతంగా నిలుస్తున్నారు. ధర్మం రుద్రుడైతే, ఆధారభూతమైన జగత్తు విష్ణువట. ఈ రెంటికీ ఉపోద్బలకంగా నిలచే సర్వవిధములైన జ్ఞానం పితామహబ్రహ్మగారట.

## రుద్రుడు-దేవతలు-రుద్రాణి-దేవతల పత్నులు

ముందు రుద్రుడు మరియు రుద్రాణి సర్వదేవతాత్మకులని చెప్పుకున్నాం. అదెలాగో ఇప్పుడు చూద్దాం. 1.రుద్రుడు బ్రహ్మైతే పార్వతి బ్రహ్మపత్ని అయిన సరస్వతి. 2. రుద్రుడు విష్ణుస్వరూపుడైతే ఉమశ్రీమహాలక్ష్మి స్వరూపిణి 3.మహేశ్వరుడు సూర్యుడైతే మహేశ్వరీ ఛాయాదేవి 4.హరుడు చంద్రుడైతే హరిణి (పార్వతి)చంద్రుడి భార్య అయిన తార.5.భవుడు పగలైతే రాత్రి భవాని 6.పశుపతి యజ్ఞస్వరూపిణి అయితే శర్వాణి యజ్ఞవేదిః ఔతుందట. 7. శర్వుడు యజ్ఞంలోని అగ్నిభగవానుడైతే సర్వమంగళ అగ్నిభగవానుడి సహధర్మచారిణియైన స్వాహాదేవి 8.గిరీశుడు వేదస్వరూపుడైతే గిరిజ శాస్త్రస్వరూపిణియట. 9. కపర్ది వృక్షమైతే కపర్దిని వృక్షముని అల్లుకుపోయే తీగయట. 10. కృత్తివాసుడు పరిమళమైతే కాత్యాయని పుష్పమౌతుంది. 11.రుద్రుడు అర్థమైతే అపర్ణ అక్షరమట. 12. చంద్రశేఖరుడు లింగమైతే చండిక లింగం నిలవడానికి వీలుగా ఉండే పీఠమట. ఈ విధంగా స్త్రీలింగపుంలింగ దేవతలూ మరియు ప్రకృతీ శివశివామయమై యున్నది జగత్తు.

## విద్యలు రెండు పరా అపరా మరియు ఉపసంహారం

సమస్తవిశ్వంలోనూ శివతత్వాన్ని తెలుసుకోవాలంటే జ్ఞానం కావాలి. జ్ఞానం ఎలా లభిస్తుంది అనంటే శాస్త్రాలవల్ల,శాస్త్రాలకు ఆధారమైనది వేదం. వేదం నాలుగు విభాగములుగా ఉంటుంది. ఋగ్వేదయజుర్వేదసామవేదాథర్వణ వేదములుగా, ఈ నాలుగు వేదములుకు అంగములు ఆరు. శిక్ష–వ్యాకరణం– ఛందస్సు –నిరుక్తం – జ్యోతిషం మరియు కల్పము అనేవి ఇవి అన్నీ పరా –అపరా అను రెండు ప్రధానవిద్యలలో అపరా అనేవిద్యలో భాగమైన విద్యలు. వీటిద్వారా మనకు వేదజ్ఞానం కలిగి, అది ఉపదేశించిన అనేకములైన ధర్మకర్మలనాచరించడం ద్వారా అధర్మకర్మలను విడిచిపెట్టడం చేతనూ చిత్తశుద్ధి కలుగుతుంది. అటుపైన అసలైన మానవుని జన్మకు లక్ష్యమైన ఆత్మవిద్యను తెలిపే పరా అనే విద్యను నేర్చుకోవడానికి యోగ్యత కలుగుతుంది. ఏ విద్యను నేర్చుకోవడం వలన నాశంలేని, అక్షరమైన, అగ్రాహ్యమైన ,గోత్రము రూపములేని, సామాన్య రూపమును కలిగిన మానవులు చూడలేని రూపమును కలిగిన, రూపం లేకపోయినా నేత్రములు లేకపోయినా విశ్వమంతటినీ చూడగలిగే, చెవులు లేకపోయినా అంతటా తిరుగుతూ, అన్నిపనులనూ చేయగలిగే, నిత్యమైన సూక్ష్మమైన అవ్యయమైన అద్భుతమైన పరమాత్మతత్వమును తమ ఆత్మయందే జ్ఞానులెల్లరూ చూడగలరో, ఆవిద్య పరా అనబడును. ఈ విద్య వేదాంతవిద్యగా చెప్పబడే ఉపనిషత్తులు, బ్రహ్మసూత్రములు మొదలైనటువంటి శాస్త్రములుద్వారా తెలియనగును. ఇదీ స్థూలంగా రుద్రహృదయోపనిషత్తు యొక్క సారము.

**స్వస్తి**

# రుద్రహృదయోపనిషత్

శ్లో. యద్బ్రహ్మ రుద్రహృదయమహావిద్యాప్రకాశితం ।
తద్బ్రహ్మమాత్రావస్థానపదవీమధునా భజే ॥

ఓం సహ నావవతు ॥ సహ నౌ భునక్తు ॥ సహ వీర్యం కరవావహై ॥
తేజస్వినావధీతమస్తు మా విద్విషావహై ॥

**ఓం శాంతిః శాంతిః శాంతిః**

**అథ రుద్రహృదయోపనిషత్ ప్రారంభః**

**హరిః ఓం ..**

హృదయం కుండలీ భస్మరుద్రాక్షగణదర్శనం ।
తారసారం మహావాక్యం పంచబ్రహ్మాగ్నిహోత్రకం ॥ ॥ 1 ॥

ప్రణమ్య శిరసా పాదౌ శుకో వ్యాసమువాచ హ ।
కో దేవః సర్వదేవేషు కస్మిందేవాశ్చ సర్వశః ॥ ॥ 2 ॥

కస్య శుశ్రూషణాన్నిత్యం ప్రీతా దేవా భవంతి మే ।
తస్య తద్వచనం శ్రుత్వా ప్రత్యువాచ పితా శుకం ॥ ॥ 3 ॥

సర్వదేవాత్మకో రుద్రః సర్వే దేవాః శివాత్మకాః ।
రుద్రస్య దక్షిణే పార్శ్వే రవిర్బ్రహ్మా త్రయోఽగ్నయః ॥ ॥ 4 ॥

వామపార్శ్వే ఉమా దేవీ విష్ణుః సోమోఽపి తే త్రయః ।
యా ఉమా సా స్వయం విష్ణుర్యో విష్ణుః స హి చంద్రమాః ॥ ॥ 5 ॥

యే నమస్యంతి గోవిందం తే నమస్యంతి శంకరం ।
యేఽర్చయంతి హరిం భక్త్యా తేఽర్చయంతి వృషధ్వజం ॥ ॥ 6 ॥

యే ద్విషంతి విరూపాక్షం తే ద్విషంతి జనార్దనం ।
యే రుద్రం నాభిజానంతి తే న జానంతి కేశవం ॥ ॥ 7 ॥

రుద్రాత్ప్రవర్తతే బీజం బీజయోనిర్జనార్దనః ।
యో రుద్రః స స్వయం బ్రహ్మా యో బ్రహ్మా స హుతాశనః ॥ ॥ 8 ॥

బ్రహ్మవిష్ణుమయో రుద్ర అగ్నీషోమాత్మకం జగత్ ।
పుంలింగం సర్వమీశానం స్త్రీలింగం భగవత్యుమా ॥ ॥ 9 ॥

ఉమారుద్రాత్మికాః సర్వాః ప్రజాః స్థావరజంగమాః ।
వ్యక్తం సర్వముమారూపమవ్యక్తం తు మహేశ్వరం ॥ ॥ 10 ॥

ఉమా శంకరయోగో యః స యోగో విష్ణురుచ్యతే ।
యస్తు తస్మై నమస్కారం కుర్యాద్భక్తిసమన్వితః ॥ ॥ 11 ॥

ఆత్మానం పరమాత్మానమంతరాత్మానమేవ చ ।
జ్ఞాత్వా త్రివిధమాత్మానం పరమాత్మానమాశ్రయేత్ ॥ ॥ 12 ॥

అంతరాత్మా భవేద్బ్రహ్మా పరమాత్మా మహేశ్వరః ।
సర్వేషామేవ భూతానాం విష్ణురాత్మా సనాతనః ॥ ॥ 13 ॥

అస్య త్రైలోక్యవృక్షస్య భూమౌ విటపశాఖినః ।
అగ్రం మధ్యం తథా మూలం విష్ణుబ్రహ్మమహేశ్వరాః ॥ ॥ 14 ॥

కార్యం విష్ణుః క్రియా బ్రహ్మా కారణం తు మహేశ్వరః ।
ప్రయోజనార్థం రుద్రేణ మూర్తిరేకా త్రిధా కృతా ॥ ॥ 15 ॥

ధర్మో రుద్రో జగద్విష్ణుః సర్వజ్ఞానం పితామహః ।
శ్రీరుద్ర రుద్ర రుద్రేతి యస్తం బ్రూయాద్విచక్షణః ॥ ॥ 16 ॥

కీర్తనాత్సర్వదేవస్య సర్వపాపైః ప్రముచ్యతే ।
రుద్రో నర ఉమా నారీ తస్మై తస్యై నమో నమః ॥ ॥ 17 ॥

రుద్రో బ్రహ్మా ఉమా వాణీ తస్మై తస్యై నమో నమః ।
రుద్రో విష్ణురుమా లక్ష్మీస్తస్మై తస్యై నమో నమః ॥ ॥ 18 ॥

రుద్రః సూర్య ఉమా ఛాయా తస్మై తస్యై నమో నమః ।
రుద్రః సోమ ఉమా తారా తస్మై తస్యై నమో నమః ॥ ॥ 19 ॥

రుద్రో దివా ఉమా రాత్రిస్తస్మై తస్యై నమో నమః ।
రుద్రో యజ్ఞ ఉమా వేదిస్తస్మై తస్యై నమో నమః ॥ ॥ 20 ॥

రుద్రో వహ్నిరుమా స్వాహా తస్మై తస్యై నమో నమః ।
రుద్రో వేద ఉమా శాస్త్రం తస్మై తస్యై నమో నమః ॥ ॥ 21 ॥

రుద్రో వృక్ష ఉమా వల్లీ తస్మై తస్యై నమో నమః ।
రుద్రో గంధ ఉమా పుష్పం తస్మై తస్యై నమో నమః ॥ ॥ 22 ॥

రుద్రోఽర్థ అక్షరః సోమా తస్మై తస్యై నమో నమః ।
రుద్రో లింగముమా పీఠం తస్మై తస్యై నమో నమః ॥ ॥ 23 ॥

సర్వదేవాత్మకం రుద్రం నమస్కుర్యాత్పృథక్పృథక్ ।
ఏభిర్మంత్రపదైరేవ నమస్యామీశపార్వతీ ॥ ॥ 24 ॥

యత్ర యత్ర భవేత్సార్ధమిమం మంత్రముదీరయేత్ ।
బ్రహ్మహా జలమధ్యే తు సర్వపాపైః ప్రముచ్యతే ॥ ॥ 25 ॥

సర్వాధిష్ఠానమద్వంద్వం పరం బ్రహ్మ సనాతనం ।
సచ్చిదానందరూపం తదవాఙ్మానసగోచరం ॥ ॥ 26 ॥

తస్మిన్సువిదితే సర్వం విజ్ఞాతం స్యాదిదం శుక ।
తదాత్మకత్వాత్సర్వస్య తస్మాద్భిన్నం నహి క్వచిత్ ॥ ॥ 27 ॥

ద్వే విద్యే వేదితవ్యే హి పరా చైవాపరా చ తే ।
తత్రాపరా తు విద్యైషా ఋగ్వేదో యజురేవ చ ॥ ॥ 28 ॥

సామవేదస్తథాథర్వవేదః శిక్షా మునీశ్వర ।
కల్పో వ్యాకరణం చైవ నిరుక్తం ఛంద ఏవ చ ॥ ॥ 29 ॥

జ్యోతిషం చ యథా నాత్మవిషయా అపి బుద్ధయః ।
అథైషా పరమా విద్యా యయాత్మా పరమాక్షరం ॥ ॥ 30 ॥

యత్తదద్రేశ్యమగ్రాహ్యమగోత్రం రూపవర్జితం ।
అచక్షుఃశ్రోత్రమత్యర్థం తదపాణిపదం తథా ॥ ॥ 31 ॥

నిత్యం విభుం సర్వగతం సుసూక్ష్మం చ తదవ్యయం ।
తద్భూతయోనిం పశ్యంతి ధీరా ఆత్మానమాత్మని ॥ ॥ 32 ॥

యః సర్వజ్ఞః సర్వవిద్యో యస్య జ్ఞానమయం తపః ।
తస్మాదత్రాన్నరూపేణ జాయతే జగదావలిః ॥ ॥ 33 ॥

సత్యవద్భాతి తత్సర్వం రజ్జుసర్పవదాస్థితం ।
తదేతదక్షరం సత్యం తద్విజ్ఞాయ విముచ్యతే ॥ ॥ 34 ॥

జ్ఞానేనైవ హి సంసారవినాశో నైవ కర్మణా ।
శ్రోత్రియం బ్రహ్మనిష్ఠం స్వగురుం గచ్ఛేద్యథావిధి ॥ ॥ 35 ॥

గురుస్తస్మై పరాం విద్యాం దద్యాద్బ్రహ్మాత్మబోధినీం ।
గుహాయాం నిహితం సాక్షాదక్షరం వేద చేన్నరః ॥ ॥ 36 ॥

ఛిత్వాఽవిద్యామహాగ్రంథిం శివం గచ్ఛేత్సనాతనం ।
తదేతదమృతం సత్యం తద్బోద్ధవ్యం ముముక్షిభిః ॥ ॥ 37 ॥

ధనుస్తారం శరో హ్యాత్మా బ్రహ్మ తల్లక్ష్యముచ్యతే ।
అప్రమత్తేన వేద్ధవ్యం శరవత్తన్మయో భవేత్ ॥ ॥ 38 ॥

లక్ష్యం సర్వగతం చైవ శరః సర్వగతో ముఖః ।
వేద్ధా సర్వగతశ్చైవ శివలక్ష్యం న సంశయః ॥ ॥ 39 ॥

న తత్ర చంద్రార్కవపుః ప్రకాశతే
న వాంతి వాతాః సకలా దేవతాశ్చ ।
స ఏష దేవః కృతభావభూతః
స్వయం విశుద్ధో విరజః ప్రకాశతే ॥ ॥ 40 ॥

ద్వౌ సుపర్ణౌ శరీరేఽస్మింజీవేశాఖ్యౌ సహ స్థితౌ ।
తయోర్జీవః ఫలం భుంక్తే కర్మణో న మహేశ్వరః ॥ ॥ 41 ॥

కేవలం సాక్షిరూపేణ వినా భోగం మహేశ్వరః ।
ప్రకాశతే స్వయం భేదః కల్పితో మాయయా తయోః ॥ ॥ 42 ॥

ఘటాకాశమఠాకాశౌ యథాకాశప్రభేదతః ।
కల్పితౌ పరమౌ జీవశివరూపేణ కల్పితౌ ॥ ॥ 43 ॥

తత్త్వతశ్చ శివః సాక్షాచ్చిజ్జీవశ్చ స్వతః సదా ।
చిచ్చిదాకారతో భిన్నా న భిన్నా చిత్త్వహానితః ॥ ॥ 44 ॥

చితశ్చిన్న చిదాకారద్భిద్యతే జడరూపతః ।
భిద్యతే చేజ్జడో భేదశ్చిదేకా సర్వదా ఖలు ॥ ॥ 45 ॥

తర్కతశ్చ ప్రమాణాచ్చ చిదేకత్వవ్యవస్థితేః ।
చిదేకత్వపరిజ్ఞానే న శోచతి న ముహ్యతి ॥ ॥ 46 ॥

అద్వైతం పరమానందం శివం యాతి తు కైవలం ॥ ॥ 47॥

అధిష్ఠానం సమస్తస్య జగతః సత్యచిద్ఘనం ।
అహమస్మీతి నిశ్చిత్య వీతశోకో భవేన్మునిః ॥ ॥ 48 ॥

స్వశరీరే స్వయం జ్యోతిఃస్వరూపం సర్వసాక్షిణం ।
క్షీణదోషాః ప్రపశ్యంతి నేతరే మాయయావృతాః ॥ ॥ 49 ॥

ఏవం రూపపరిజ్ఞానం యస్యాస్తి పరయోగినః ।
కుత్రచిద్గమనం నాస్తి తస్య పూర్ణస్వరూపిణః ॥ ॥ 50 ॥

ఆకాశమేకం సంపూర్ణం కుత్రచిన్నైవ గచ్ఛతి ।
తద్వత్స్వాత్మపరిజ్ఞానీ కుత్రచిన్నైవ గచ్ఛతి ॥ ॥ 51 ॥

స యో హ వై తత్పరమం బ్రహ్మ యో వేద వై మునిః ।
బ్రహ్మైవ భవతి స్వస్థః సచ్చిదానంద మాతృకః ॥ ॥ 52 ॥

**ఇత్యుపనిషత్**

ఓం సహ నావవతు ॥ సహ నౌ భునక్తు ॥ సహ వీర్యం కరవావహై ॥
తేజస్వినావధీతమస్తు మా విద్విషావహై ॥

**ఓం శాంతిః శాంతిః శాంతిః**

**ఇతి రుద్రహృదయోపనిషత్సమాప్తః**